


పాస్టర్ టోనీ అలామో    అలామో క్రిస్టియన్ నేషన్    సంచిక 22800

# రక్షింపబడిన ఓ వ్యక్తి క్రీస్తు నుంచి తొలగిపోగలడా?

**టోనీ అలామో**



**పాస్టర్లు టోనీ మరియు సూసన్ అలామో**

1972 లో తీసిన ఫొటో

రక్షించబడిన ఓ వ్యక్తి క్రీస్తుకు దూరమవగలడా? నీవు క్రైస్తవుడవై యుండి నీవు క్రీస్తుకు దూరం అవుతావని నమ్మకపోయినట్లైతే మరియు క్రైస్తవులు క్రీస్తు నుండి తొలగిపోతారని విశ్వసించకపోయినట్లైతే నీవు ఇప్పటికే క్రీస్తుకు దూరమైనట్టే.

మండుచున్న పొద నుండి దేవుడు తనతో మాట్లాడిన పెంతెకొస్తు అనుభవం కలిగిన మోషే వంటి (నిర్గమకాండము 3:2) అనుభవం లేకుండానే చాలా మంది తమకు తామే క్రైస్తవులమని విశ్వసిస్తుంటారు. పరిశుద్ధాత్మలో తిరిగి జన్మించకుండానే క్రైస్తవులమని ప్రకటించుకునేవారు దేవుడు వారితో మాట్లాడినా, ఆయన స్వరము విన్నా వారికి గుండె ఆగినంత పనవుతుంది. ఎందుకంటే వారు వాస్తవంగా దేవుడు ఉన్నారని విశ్వసించరు.

నాకు ముప్పై ఏళ్ల వయసప్పుడే దేవుడు నా నుంచి విధేయతను కోరినందుకు నేను చాలా సంతోషిస్తుంటాను. ఆ సమయంలో నాకు హృదయ స్పందన నిలిచిపోతుందేమో అనిపించింది. కానీ దేవుడు అలా జరగనివ్వలేదు. అప్పటినుండి నేను వ్రాసిన వందల కొద్దీ లేఖలకు అదనంగా ఆయన ఈ లేఖను 52 సంవత్సరాల తర్వాత మీకు వ్రాయాలని అనుకున్నారు. ఏడున్నర సంవత్సరాలు చెరలో ఉన్నాను మరియు గడచిన కాలంలో (ఇప్పుడు 2016) మీకు నాలుగు వందల యాభైకి పైగా లేఖలు రాశాను.

క్రీస్తుకు దూరమైన క్రైస్తవుడు అసలు మొదట రక్షించబడనేలేదు అని కొన్ని సంఘాలు మీకు చెప్పొచ్చు. సంఘాలు ఇలా చెప్పడం తగదు. ఎందుకంటే ఇలా చెప్పడం ద్వారా తమకు తామే అబద్ధపు బోధకులుగా నిరూపించుకుంటున్నారు.[1]

నా మొదటి పెంతెకొస్తు అనుభవానికి ముందు నేను చాలా నింపాదిగా ఉండేవాడిని. నేను పెద్ద పెద్ద వ్యాపారా ప్రకటనలను చేసేవాడిని, వాటిని ప్రపంచ యావత్తు నిజంగా చాలా ఇష్టపడేవారు. ఒకరోజు నాకు ముప్పై సంవత్సరాల వయసున్నప్పుడు 1964, సెప్టెంబర్‌లో నా చుట్టూ ఉండే వ్యక్తులందరితో కలిసి ఒక న్యాయవాది కార్యాలయంలో కూర్చున్నాను. బెవర్లీ హిల్స్ లో ఆ కార్యాలయం మొదటి అంతస్తులో ఉంది. అందమైన నులివెచ్చని ప్రకాశవంతమైన సమయమది. న్యాయవాది కార్యాలయం కిటికీ తలుపులు తెరచి ఉండడంతో కింది వీధుల్లో తిరుగుతున్న వాహనాల రణగొణలు వినపడుతున్నాయి. కానీ, అకస్మాత్తుగా ట్రాఫిక్ శబ్దాన్ని వినలేకపోయాను. కార్యాలయంలో ఉన్నవారి స్వరాలూ వినిపించడం ఆగిపోయాయి. నా చెవులు పనిచేయడం మానేశాయి. ఆ సమయంలో ఓ వెచ్చని కాంతి నాపైగా వచ్చినట్లైంది. ఆ కాంతి నుంచి "నేను నీ దేవుడనైన ప్రభువును. నీ కాళ్లపై లేచి నిలబడి ప్రభువైన యేసు క్రీస్తు భూమికి తిరిగివస్తున్నారని, ఈ విషయాన్ని వారికి చెప్పనట్లయితే నీవు తప్పక మరణిస్తావని ఈ కార్యాలయంలో ఉన్నవారితో చెప్పు" అనే మాటలు విన్నాను.

దేవుని బిడ్డల గురించిన బైబిల్లో కొందరు వ్యక్తులనుకున్నట్లు నాకు మతి చలించిందనుకున్నాను. నా ముందున్న వ్యక్తుల మధ్య బుద్ధిహీనుడిగా మారకముందే మరియు నన్ను మానసిక చికిత్సాలయంలో చేర్చే అవకాశం వారికి ఇవ్వకూడదన్న ఆలోచనతో న్యాయవాది కార్యాలయాన్ని వీడాలనుకున్నాను. లేచి వెళ్లిపోయేందుకు ప్రయత్నించాను. కానీ ఆ కాంతి నన్ను పైకి లేవనీయలేదు. మళ్లీ ఆ స్వరం వినిపించింది. "సందేహించకు, నేను నీ దేవుడనైన ప్రభువును. నీ కాళ్లపై లేచి నిలబడి ప్రభువైన యేసు క్రీస్తు భూమికి తిరిగివస్తున్నారని ఈ కార్యాలయంలో ఉన్నవారితో చెప్పు. ఈ విషయాన్ని వారికి చెప్పనట్లయితే నీవు తప్పక మరణిస్తావు" అనే మాటలు విన్నాను.

ఈ సారి నాకేదో అయినట్లనిపించింది. అకస్మాత్తుగా స్వర్గం మరియు నరకం, దేవుడు, సాతాను ఉన్నారని తెలిసింది. అంతకుముందు ఈ విషయాల గురించి విన్నప్పటికీ వీటి మీద నిజంగా విశ్వాసముంచలేదు.

అదే సమయంలో ఓ దుష్ట ఆలోచన తట్టింది. దేవుడు ఉన్నట్లైతే, నా ముందున్న వారి మధ్య నన్ను అవివేకిగా మార్చేందుకు సాతాను తప్పకుండా ప్రయత్నిస్తుంటుందనిపించింది. నేను సాధారణంగా నిశ్శబ్దంగానే ఉండేవాడినే అయినా చుట్టూ ఉన్నవారు మాత్రం నన్నో ఆసక్తిగొలిపే వ్యక్తిగా భావించేవారు. అయితే ఆ సమయంలో, మానసిక స్థిరత్వం కోల్పో–

(తరువాయి 2వ పేజీలో)

1 యెహెజ్కేలు33:12–13, మత్తయి సువార్త 5:13, 12:43–45, 24:45–51 లూకా సువార్త 9:62, యోహాను సువార్త 15:6, రోమా 11–22, 1 కొరింథీయులకు 9:27, 10:1–12, ఎఫెసీయులకు 5:1–7, కొలొస్సయులకు 1:21–23, 2 థెస్సలొనీకయులకు 2:3, 1 తిమోతి 1:19, 2 తిమోతి 2:12, హెబ్రీయులకు 3:6–19, 4:1–11, 6:4–8, 10:25–31, 38–39, 1 పేతురు 4:17–18, 2 పేతురు 1:19, 2 పేతురు 2:20–22, 1 యోహాను 3:6–10, 2 యోహాను 9, యూదా 5–6, ప్రకటన గ్రంథము 2:4–5, 3:2–3

# రక్షింపబడిన ఓ వ్యక్తి క్రీస్తు నుంచి తొలగిపోగలడా?

(1వ పేజీ నుండి)

తున్నానన్న భయంతో కంపించిపోయాను, ఎలాగోలా లేచి నిలబడ్డాను. అంతే, ఒక్కసారిగా పరిశుద్ధాత్మ హిమపాతంలా నన్ను కమ్మేసింది మరియు నా ఆత్మను ఉక్కిరిబిక్కిరి చేయడం ప్రారంభించింది.

పరిశుద్ధాత్మ శక్తిని ఎప్పుడైతే అనుభవించానో అప్పుడే దేవుని అద్భుతమైన జ్ఞానం నాకు బోధపడింది. ఈ జ్ఞానం అనిర్వచనీయమైనది.[2] ఊహలకందనిది. ఆయనకు ప్రతీ అణువు, ప్రతి పరమాణువులు, కొలనులు, నదులు, సరస్సులు, మహా సముద్రాల్లోని మరియు మీ గృహములో పోయబడే ప్రతీ చెంబు నీరు, ప్రతీ నీటిబొట్టూ ఆయనకు తెలుసు. మరియు భూమిపై ఉన్న ప్రతి మట్టి–ఇసుక రేణువులు ఆయనకు తెలుసు మరియు ఆయన వాటికి పేర్లను పెట్టియున్నారు.[3] ప్రతీ ఒక్కరి ఆలోచనలు, ఉద్దేశాలు ఆయనకు ముందే తెలుసు.[4] మనం తొలి శ్వాస తీసుకున్నప్పుడు, తుదిశ్వాస విడిచేటప్పుడు ఆయన మనవద్దే ఉంటారు.[5] ఆయనకు దీనికంటే ఎన్నో గొప్ప సంగతులు తెలుసు, వాటన్నిటి గురించి వివరించాలంటే నాకు ఎన్నటికీ ఈ సమయం సరిపోదు. ఈ వివరణలు బహుశా మీకు విసుగు కలిగించవచ్చు. నేను దేవుని గురించి మాట్లాడటం వినటం కన్నా మీరు మీకిష్టమైన ఆటను చూడటంలో ఎక్కువ ఆసక్తి చూపవచ్చు, ఎందుకంటే మీ జీవితం వీటి చుట్టే తిరుగుతుంది. నాకున్న పెంతెకొస్తు అనుభవం మీకు లేకపోవడమే దీనికి కారణం.[6] అదే నిజమైతే, మీరు రక్షింపబడలేదనే అర్థం.

అందరూ ఇలానే ఉండాలని లేదు. చాలామంది రక్షింపబడ్డారు మరియు దేవుని సేవపట్ల నిబద్ధతను చూపారు కానీ వారు మళ్లీ లోకాన్ని చూడడం ప్రారంభించారు, ముఖ్యంగా శ్రమలు మొదలైనప్పుడు వారు తిరిగి లోకంవైపు చూడటం మొదలుపెట్టారు.[7] టీవీ చూడ్డానికి లేదా అర్థంపర్థంలేని పనులు చేయడానికి నిర్ణయించుకుంటారు. మనం అంతిమ దినాల్లో ఉన్నాం. మనకు పెంతెకొస్తు అనుభవం తప్పక కావాలి.[8] పెంతెకొస్తు అనుభవం, దేవుని పట్ల ఆసక్తి కోల్పోయే పనులకు మనం ఆస్కారం ఇవ్వకూడదు. దేవునిపై ఆసక్తిని కోల్పోతే, టీవీ, తాగుడు, మాదకద్రవ్యాలు, వినోదం, లైంగిక కార్యకలాపాలు లేదా ఇతరత్రా బుద్ధిహీన పనులకు చోటుకల్పిస్తే దేవుడిని ఎగతాళి చేసినట్టే. మా జీవితాల్లో మీకు ప్రాధాన్యత లేదని దేవుడితో చెప్పినట్టే.[9]

థెస్సలొనీకయులకు రాసిన రెండవ పత్రిక రెండవ అధ్యాయంలో, అపొస్తలుడైన పౌలు, క్రైస్తవులు ప్రభువైన యేసుక్రీస్తు తిరిగి భూమికి వచ్చే ముందు దేవుని నుంచి తొలగిపోవుటను గూర్చి మాట్లాడారు. సర్వశక్తిమంతుడు నుంచి దూరమవడం అంటే ఒకప్పుడు మీరు దేవునిలో ఉన్నవారు. రక్షింపబడినవారు. పెంతెకొస్తు అనుభవాన్ని పొందుకున్నవారు. దేవునియందు భయం ఉన్నవారు. కానీ మీరు దాన్ని నిలుపుకోలేనివారు.[10] మీరు మర్చిపోయారా! మీరనుకున్నంత హడావిడిగా దేవుడు స్పందించకపోవడంతో మీలో ఓపిక నశించిపోయింది. రాజకీయనాయకుల కొరకు, అబద్ధికుల కొరకు వెర్రికేకలు వేసే ప్రజలు ఉండే రాజకీయ సభలను చూడటం ప్రారంభించి దేవుని కొరకు ఆనందపడటాన్ని మరిచిపోయారు. ఇది దేవునికి తెలుసు!

యెషయా గ్రంథం 40:31 లో చెప్పినట్టుగా "యెహోవా కొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు. వారు పక్షిరాజు వలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు. అలయక పరుగెత్తుదురు. సొమ్మసిల్లక నడిచిపోవుదురు".

నేటి ఆధునిక ప్రపంచంలో ప్రజలు అస్థిరమైన జీవనశైలిని కలిగియున్నారు. నేను అప్పుడప్పుడూ టీవీని చూసేవాడిని. టీవీలో ఒకకార్యక్రమాన్ని రూపించి సంకలనం చేసి దానిని ప్రదర్శించే వారికి దానిలో వచ్చే ప్రతి దృశ్య సమయం 3, 5 సెకన్లకు మించి ఉండదని బాగానే తెలిసి ఉంటుంది. జనాలు ఎంత అసహనం కలిగియుంటారో కూడా వారికి తెలుసు. ప్రజలు నింపాదిగా ఉండటమే మానేశారు. వారికి అత్యంత వేగంగా నడిచే కంప్యూటర్ కావాల్సొస్తుంది. అన్ని సమయాల్లో సంభవిస్తున్న సమాచారాన్ని తెలుసుకోవాలనుకుంటున్నారు. ట్విట్టర్, మైస్పేస్, ఫేస్ బుక్, ఐఫోన్లు ఇలా అనేక సోషల్ మీడియా సైట్లు, ఎలక్ట్రానిక్ పరికరాలతోనే కాలం గడుపుతున్నారు. ఇవన్నీ ప్రపంచ ఆకర్షణలు. ఎందుకివన్నీ? వారికి తెలిసిన దానికంటే నాకు ఎక్కువ తెలుసు. అందుకే నేను దేవుని వాక్కు అయిన బైబిల్ (ఇంగ్లీష్ కింగ్ జేమ్స్ వెర్షన్ [K.J.V.] పరిశుద్ధ గ్రంథము మరియు తెలుగులో బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా ద్వారా ప్రచురించబడిన పరిశుద్ధ గ్రంథము) పైనే నా మనసు లగ్నం చేసుకున్నాను.

లోకసంబంధ ఆలోచనలు అనేకం ఉంటాయి. తాజా ధోరణి ఏంటి? ఏ గాయక బృందం మొదటి

**2** 1 సమూయేలు 2:3, యోబు 34:21–22, కీర్తనలు 104:24, సామెతలు 3:19–20, యెషయా 11:1–4, 29:13–16, యిర్మియా 10:7,12, దానియేలు 2:20–22, 26–28, అపొస్తలుల కార్యములు 15:18, 1 కొరింథీయులకు 1:20–31, 3:18–20 **3** కీర్తనలు 147:4–5, యెషయా 40:10–18, 43:1, 45:1–12, ఆమోసు 4:13, మత్తయి సువార్త 10:29–30 **4** 1 దినవృత్తాంతములు 28:9, 2 దినవృత్తాంతములు 16:9, సామెతలు 15:3, 26, ప్రసంగి 12:13–14, యెషయా 66:15–18, యిర్మియా 6:16–19, 16:17, 17–10, యెహెజ్కేలు 11:5, మత్తయి సువార్త 9:2–6, 12:22–28, 36–37, 15:17–20, హెబ్రీయులకు 4:12–13 **5** ఆదికాండము 2:7, యోబు 12:7–10, కీర్తనలు 104:29–30, యెషయా 42:5–9, 44:2, 24–25, యిర్మియా 1:5, దానియేలు 5:23, అపొస్తలుల కార్యములు 17:24–28 **6** యోవేలు 2:28–29, లూకా సువార్త 3:16, యోహాను సువార్త 7:38–39, 14:23–27, అపొస్తలుల కార్యములు 1:1–5, 8, 2:1–21, 38–39, 4:29–33, 5:30–32, 15:7–9, 1 కొరింథీయులకు 12:4–12 **7** మార్కు సువార్త 4:2–20, లూకా సువార్త 9:62, 12:35–48, యోహాను సువార్త 15:6, రోమా 11:22, 12:1–2, కొలొస్సయులకు 1:21–23, 2 తిమోతి 2:4, హెబ్రీయులకు 6:4–15, 10:38–39, 2యోహాను 9 **8** యోవేలు 2:28–29, లూకా సువార్త 3:16, 11:9–13, యోహాను సువార్త 3:3–8, 7:37–39, 14:15–21, 26–29, 16:7–14, అపొస్తలుల కార్యములు 1:1–8, 2:1–18, 32–39, 5:29–32, 19:1–7

**9** మత్తయి సువార్త 12:33, లూకా సువార్త 9:23–26, 14:26–35, ఫిలిప్పీయులకు 3:7–11, తీతుకు 2:11–14, ప్రకటన 3:15–19 **10** మత్తయి సువార్త 10:22, లూకా సువార్త 12:42–48, 1 కొరింథీయులకు 9:24–27, 2 తిమోతి 4:1–8, హెబ్రీయులకు 2:1–4, 3:6–19, ప్రకటన గ్రంథము 2:25–27

## టెక్సాస్

హాయ్. నాపేరు జార్జ్. అక్టోబర్ 25, 1970 సంవత్సరం నుండి నేను టోనీ అలామో క్రైస్తవ పరిచర్యలలో ఒక సభ్యుడిని.

నేను 1944 వ సంవత్సరం జూన్ 2 వ తేదీన జన్మించాను కానీ నా జీవితం ప్రారంభమైంది మాత్రం 1970 వ సంవత్సరం అక్టోబర్ 25వ తేదీన మా రెండవ చర్చివద్ద నేను మోకాళ్ళపై ప్రభువైన యేసుక్రీస్తును కలుసుకున్నప్పుడు మాత్రమే. అది ఆదివారం మధ్యహ్నం. నాకు ఆరోజు సంభవించిన దానిని నేనెన్నటికీ మరిచిపోను. ప్రభువైన యేసుక్రీస్తు నా జీవితంలోనికి వచ్చి తన రక్తములో నా పాపములన్నిటినీ కడిగివేసినట్లుగా అనిపించింది.

యేసుతో ఆ అనుభవానికి ముందు నేను తప్పిపోయినవానిగా ఉండి నా జీవితం అర్థరహితంగా అనిపించింది. నేనొక చమురు డబ్బాలో ఇరుక్కుపోయి ఇక దాన్నుండి బయటపడే అవకాశం లేనట్లుగా అనిపించింది. నా జీవితం ఛిద్రమై అసలు అర్థమే లేకుండా ఉంది. పైకైతే నేను సంతోషంగానే ఉన్నట్లు కనిపిస్తున్నాను కానీ నేను ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాను. నా జీవితం అంత దారుణంగా ఉంది.

కానీ నేను హాలీవుడ్, కాలిఫోర్నియా వీధులలో ఆ ఆదివారం రోజున సహోదరి విక్కీను కలిసాక అదంతా ఒక్కసారిగా మారిపోయింది. విక్కీ టోనీ అలామో క్రైస్తవ పరిచర్యలో ఒక సభ్యురాలు మరియు తను ఈ లోకపు వీధులలోనికి బయలు వెళ్ళి యేసుక్రీస్తు మరలా భూమికి తిరిగి వస్తున్నాడని మరియు వారందరు ఆయనతో సమాధాన పరచబడాలని ప్రజలకు చాటి చెప్పాలని తనకు ఉపదేశించబడింది.

విక్కీ నాకు పరలోకం గురించి మరియు నరకం గురించి చెప్పింది; ప్రభువైన యేసుక్రీస్తును నా వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించి, నా జీవితాన్ని అర్పించి ఆయన ఆజ్ఞలన్నిటినీ గైకొనాలని చెప్పింది. విక్కీ నాతో ఈ మాటలు చెప్తుండగా తను చాలా సంతోషంగా ఉండటాన్ని నేను చూడగలిగాను. "ఈ స్త్రీ దేన్నయితే కలిగియుందో నేను కూడా దాన్ని కలిగియుండాలి" అని నేను చెప్పాను. ఎందుకంటే తనేమో చాలా సంతోషంగా ఉంది, నేను మాత్రం చాలా దయనీయ స్థితిలో ఉండి లోపల విచ్చిన్న స్థితిలో ఉన్నాను.

ఆ మధ్యాహ్నం నేను ఆ సంఘానికి వెళ్ళి నా మోకాళ్ళపై ప్రభువైన యేసుక్రీస్తును కలుసుకున్నాను మరియు నేను చేసిన దానిని బట్టి నేను చాలా సంతోషంగా ఉన్నాను. నా క్రైస్తవ జీవితపు ప్రతి అడుగులో యేసు నాతో కూడా నడిచారు. దేవుని వాక్యం అయిన బైబిల్‌ను బోధించడానికి పాస్టర్ టోనీ అలామోను నాకు ఇచ్చారు. ఉన్నది ఉన్నట్టుగా చెప్తారు కాబట్టి పాస్టర్ టోనీ అలామో అంటే నాకు ప్రేమ.

ఏవరైతే ఈ సాక్ష్యాన్ని చదువుతున్నారో వారికి, మీ జీవితం ఎటువంటిది అయినా సరే యేసే మీ జవాబు.

దేవునికి స్తోత్రములు.

జార్జ్ ఎ. క్లార్క్

స్థానంలో ఉంది? ఈ చలికాలంలో ధరించడానికి ఇటీవలి కాలపు రంగు ఏమిటి? వర్షం కురిస్తే పెరటి మొక్కలు దెబ్బతింటాయా? రేపటి వాతావరణం ఎలా ఉండబోతోంది? అన్నిటి కంటే అత్యుత్తమ టూత్ పేస్ట్ ఏంటి? నన్నెవరైనా ఉద్రేకపరిచారా? నేను ఉద్రేకంలో ఉన్నానా? మీకు కూడా తెలీదు కదా. సాతాను సర్వలోకమును మోసపుచ్చును (ప్రకటన 12:9).

ప్రకటన గ్రంథం 12:9–11 వచనాల్లో, "కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు సాతాననియు పేరుగల ఆదిసర్పమైన ఆ మహా ఘటసర్పము పడద్రోయబడెను. (పరలోకం నుండి) అది భూమిమీద పడద్రోయబడెను; దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి. మరియు ఒక గొప్ప స్వరము పరలోకమందు ఈలాగు చెప్పుట వింటిని. రాత్రింబవళ్లు మన దేవుని యెదుట మన సహోదరుల మీద నేరము మోపువాడైన అపవాది పడద్రోయబడి యున్నాడు గనుక మన దేవుని యొక్క రక్షణయు శక్తియు రాజ్యమును మరియు యేసుక్రీస్తు యొక్క శక్తియు మనకు అనుగ్రహించబడియున్నవి. వారు గొర్రెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించియున్నారు గానీ, మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు". మరో మాటలో చెప్పాలంటే, వారు గతించిన తమ పాప జీవితాలను ప్రేమించలేదు. మరణము వరకూ ఆత్మ సంబంధ జీవితంపై నిబద్ధత కలవారై జీవించారు. సాతానును ఎలా జయించాలో ఈ వచనాలు మనకు బోధిస్తున్నాయి, అంటే మరణించే వరకూ పెంతెకొస్తు అనుభవాన్ని కాపాడుకోవడం ఎలాగో వివరిస్తున్నాయి. ఇందువలన క్రీస్తు మనలో మరియు మన ద్వారా నివసిస్తున్నారన్న సాక్ష్యం కలిగి ఉండవచ్చు.[11]

పెంతెకొస్తు అనుభవం మరచిపోయి, దేవుని పట్ల నిబద్ధత లేని వారి సంఘ ఆరాధనలకు హాజరవడం కంటే మించిన బోర్ కొట్టే అంశం మరొకటి ఉండదు. అక్కడి ఆరాధనలన్నీ యాంత్రికంగా ఒకదాని తర్వాత మరొకటి సాగిపోతుంటాయి. ఏదో సంఘానికి రావాలి కనుక వస్తున్నామనే ధోరణిగా మారిపోతుంది. జీవం లేని సంఘానికి రావడం అక్కడకి వచ్చేవారిపై ఎలాంటి దుష్ప్రభావం చూపుతుందో సంఘస్తులకు అర్థం కాదు. అంతేకాక, వేషధారియైన మతసంబంధ వ్యక్తికి మించిన దుష్ప్రభావం మరొకటి ఉండదు. ఇలాంటి జీవంలేని ఆరాధనలకు హాజరైన పాపి భయంకరమైన, విసుగు చెందడం మినహా మరొకటి జరగదు. సంఘాలకు వచ్చే పాపులు దేవుని సన్నిధిని అనుభవించాలని కోరుకుంటారు కానీ ఆ సంఘస్తులు ఆత్మీయంగా మరణించినవారు మరియు వారిలో జీవం లేదు కాబట్టి వారి వలన సంఘానికి వచ్చే పాపులకు ఒరిగేది ఏమి ఉండదు. కానీ సాతాను వారిని తప్పుదోవ పట్టించాడు కాబట్టి ఆ పాపులు వారు అశ్లీల దృశ్యాలను చూసేటప్పుడు మాత్రం వారు దాని నుండి అనుభూతిని పొందుతారు. అంతేకాక వారు క్రీడలను చూసేటప్పుడు లేదా ర్యాప్ సంగీతాన్ని వినేటప్పుడు, వారు చాలా అనుభూతిని పొందుతారు. ఇలా చేస్తున్నవారిపై దేవునికి పట్టరాని ఆగ్రహం కలుగుతుంది మరియు వారికి భావోద్వేగాలు కలిగించాలనుకుంటారు కావున భూకంపాలు, వరదలు, కరువు లేదా భయంకరమైన రోగాలను అవిధేయులపైకి పంపుతారు. మీరేమంటారు?

మనం అంతిమ దినాల్లో ఉన్నాం. మిమ్మల్ని మేల్కొలిపేందుకు ప్రభువు ఏదో ఒకటి చేయాల్సివస్తోంది. మీ బిడ్డనో లేదా మీరు అమితంగా ప్రేమించే ఆప్తుడినో ఆయన తీసుకెళ్లిపోతే ఎలా ఉంటుంది? ఈ చర్య మిమ్మల్ని మేల్కొలపగలదా? దేవునిపట్ల మీలో నిబద్ధతను రేకెత్తించగలదా? ఇది చాలా బాధాకరమైన విషయం. అందుకే, యెహోవాపట్ల భయభక్తులు మీమీదకు వచ్చును గాక. యెహోవా యందలి భయభక్తులే జ్ఞానము. యెహోవా యందలి భయభక్తులే వివేకము (యోబు 28:28). మరియు యెహోవా యందైన భయము పవిత్రమైనది, మంచిది (కీర్తనలు 19:9). యెహోవా యందలి భయభక్తులు మనుష్యుల ముఖమునకు తేజస్సు నిచ్చును (ప్రసంగి 8:1).

అందుకే రక్షింపబడినవారముగా చెప్పుకుంటున్నప్పటికీ నాకు వారిలో దేవుని సన్నిధానాన్ని చూడలేకపోయిన ప్రతిసారీ నేను న్యాయవాది కార్యాలయంలో ఉండగా నాకు దేవునియందు భయభక్తులు కలిగిన సందర్భం గుర్తుకొస్తుంది. దేవుడు ప్రతీచోటా ఉన్నట్లు అప్పుడే తెలుసుకున్నాను. నా స్వభావానికి విరుద్ధమైన పనులు ఆయనే చేయించగలిగారు.[12] నేను రక్షింపబడకపోయినా, ఆ రోజు నాతో అగ్నిధార వంటి ప్రసంగం ఆయన చేయించారు. ఫలితంగా ఆ దినం కార్యాలయంలో పెద్ద గందరగోళమే నెలకొంది. యూదుడైన న్యాయవాది, "అతణ్ణి బయటకు తీసుకెళ్లిపోండి? అతనికి పిచ్చి పట్టింది" అంటూ బిగ్గరగా అరవడం ప్రారంభించాడు.

అవును, దేవుని పట్ల తీవ్రమైన భయం కలిగినవారు, లోక సంబంధులకు పిచ్చివారుగానే కనిపిస్తారు. లోక సంబంధులే నిజమైన వెర్రివారు ఎందుకంటే వారు ఏ గడియలో జీవిస్తున్నారో వారికే తెలీదు. నిత్యత్వానికి వారు ఎంత సమీపంగా ఉన్నారో మరియు దేవుడు ఎంత శక్తిమంతుడో వారికి తెలియదు కానీ, వారికి త్వరలోనే ఈ విషయాలన్నీ బోధపడతాయి. మీరు నా మాటలు విశ్వసిస్తున్నారా? మత్తయి సువార్త 10:40 లో ప్రభువైన యేసుక్రీస్తు ఇలా చెప్పారు, "మిమ్మును చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనును, నన్ను చేర్చుకొనువాడు నన్ను పంపినవానిని చేర్చుకొనును".

యెషయా గ్రంథము 53:1 లో ఇలా పేర్కొనబడింది, "మేము తెలియజేసిన సమాచారము (దేవుని గురించి) ఎవడు నమ్మెను? దేవుని బాహువు ఎవనికి బయలుపరచబడెను?" యెషయా గ్రంథములోని 53వ అధ్యాయం మొత్తం యేసుక్రీస్తు రాకడను గూర్చి, లోకమంతటి పాపముల కొరకు ఆయన శిలువ మరణాన్ని, పునరుత్థానాన్ని ముందుగానే వివరిస్తుంది.

పరిశుద్ధ గ్రంథము దేవుని యొక్క శక్తివంతమైన సాక్ష్యం, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు మరియు దేవుని సంఘం. కానీ, ఈ సమాచారాన్ని ఎవరు నమ్మారు? మీరు నమ్ముతున్నారా? మొత్తం పరిశుద్ధ గ్రంథం, దేవుని వాక్కు అయిన క్రీస్తునందు విశ్వాసముంచితే మీరు రక్షింపబడతారు. యోహాను సువార్త 3:15 లో చెప్పినట్టు, "ఆయనయందు (పూర్తి దేవుని వాక్కు అయిన యేసుక్రీస్తులో) విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందును".

ప్రకటన గ్రంథము 19:13 ఇలా చెప్తోంది, "రక్తములో ముంచబడిన వస్త్రము ఆయన (యేసుక్రీస్తు) ధరించుకొని యుండెను. మరియు దేవుని వాక్యము (సంపూర్ణ) అను నామము ఆయనకు పెట్టబడియున్నది".[13] సంపూర్ణ దేవుని వాక్యము అని నేను చెప్పడానికి కారణమేమంటే యేసుక్రీస్తే దేవుని పరిపూర్ణ వాక్కు. దేవుని పరిపూర్ణ వాక్కు చెప్పినట్లు మీరు చేస్తే, అప్పుడు మీరు రక్షింపబడెదరు.[14]

దేవుని యందు భయభక్తులను, వివేకమును, మరియు దేవుని జ్ఞానమైయున్న దేవుని వాక్యమును మీరు కలిగియున్నారు.[15] మీరు ప్రకటించుటకు నిబద్ధతను గలవారైయున్నారు, మరియు అన్ని సమయాల్లో మెలకువగా ఉన్నారు (2 తిమోతి 4:2, 5). మరొకవైపు "నీవు దౌర్భాగ్యుడవును దిక్కుమాలిన వాడవును దరిద్రుడవును గ్రుడ్డివాడవును దిగంబరుడవునై యున్నావని యెరుగక నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నావు. నీవు ధనవృద్ధి (ఆత్మీయపరమైన) చేసికొనునట్లు అగ్నిలో పుటమువేయబడిన బంగారమును (మరో మాటలో, విశ్వాసంగల క్రైస్తవుడిగా ఎదురైన అన్ని కష్టాలు, దుఃఖాలను సహించడం), నీ దిసమొల సిగ్గు (రక్షింపబడని స్థితి, నిబద్ధత కలిగిలేని) కనబడకుండునట్లు ధరించుకొనుటకు (పరిశుద్ధాత్మతో) తెల్లని వస్త్రములను (పాపములేని జీవితం), నీకు దృష్టికలుగునట్లు నీ కన్నులకు కాటుకను (దేవుని వాక్యము ధ్యానిస్తూ అది చెప్పిన ప్రకారం చేయడం) నా (యేసుక్రీస్తు) యొద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను" (ప్రకటన గ్రంథము 3:17–18).

దేవుని వాక్యమైన యేసుక్రీస్తు చెప్పినట్లు చేస్తే, అతి సమీపంలో ఉన్న తీర్పు రోజున మీరు సంతోషభరితు–

(తరువాయి 4వ పేజీలో)

**11** మత్తయి సువార్త 24:8–13, 2 తిమోతి 4:5–8, హెబ్రీయులకు 3:6–14, 10:19–39, ప్రకటన 2:25–29, 3:1–5, 10–12

**12** 1 రాజులు 8:27, కీర్తనలు 139:1–12, యిర్మియా 23:23–24, ఆమోసు 9:1–6, హెబ్రీయులకు 4:12–13 **13** యోహాను సువార్త 1:1–4, 10–14, 1 యోహాను 1:1–3, 7 **14** లేవీయకాండము 26:3–12, ద్వితియోపదేశకాండము 5:29, 7:9, 12–15, సామెతలు 4:4, 7:1–3, మత్తయి సువార్త 7:24–25, 19:17, మార్కు సువార్త 10:17–21, 12:28–34, యోహాను సువార్త 14:21, 15:9–11 **15** సామెతలు 1:7, 2:1–13, 4:4–13, 7:1–5, 8:1–21, 9:10–11, 15:33, 22:17–21, ప్రసంగి 12:11–14, యెషయా 8:13, 33:6, యిర్మియా 32:40




టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్ ని ద్వారా అనుసరించండి

# రక్షింపబడిన ఓ వ్యక్తి క్రీస్తు నుంచి తొలగిపోగలడా?

(3వ పేజీ నుండి)

లుగా ఉంటారు. ఈ ప్రార్థన చేయడం ద్వారా ఇప్పుడే దీనిని ప్రారంభించండి:

**నా ప్రభువా నా దేవా, పాపినైన నా ఆత్మ మీద నీ కనికరముంచుము.[16] యేసుక్రీస్తు సజీవుడైన దేవుని కుమారుడని నేను నమ్ముచున్నాను.[17] ఆయన సిలువయందు చనిపోయి నా పూర్వపాపముల క్షమాపణ కొరకు తన ప్రశస్తమైన రక్తమును కార్చెనని నేను నమ్ముచున్నాను.[18] పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుడు యేసును మృతులలోనుండి లేపెనని నేను నమ్ముచున్నాను,[19] మరియు ఆయన ఇప్పుడు దేవుని కుడిపార్శ్వమున కూర్చొని నా పాపపు ఒప్పుకోలును నా ప్రార్థనను ఆలకిస్తున్నారని నేను నమ్ముచున్నాను.[20] ప్రభువైన యేసూ, నేను నా హృదయ ద్వారమును తెరచి మిమ్మును ఆహ్వానిస్తున్నాను.[21] నా స్థానమైన కల్వరి సిలువలో మీరు కార్చిన ప్రశస్తమైన రక్తములో నా మురికి పాపములన్నిటిని కడిగి వేయుము.[22] ప్రభువైన యేసూ, మీరు నన్ను తృణీకరించరు; మీరు నా పాపములను క్షమించి నా ఆత్మను రక్షిస్తారు. ఏలయనగా మీ వాక్యమైన పరిశుద్ధ గ్రంథము ఇలాగ సెలవిస్తున్నదని నాకు తెలుసు.[23] మీరు నాతో సహా ఎవరినీ త్రోసివేయరని మీ వాక్యము చెప్తుంది.[24] కాబట్టి మీరు నా ప్రార్థన వినియున్నారని నాకు తెలుసు, మీరు నాకు జవాబు ఇచ్చారని నేను యెరుగుదును, నేను రక్షింపబడ్డానని యెరుగుదును.[25] ప్రభువైన యేసూ, నా ఆత్మను రక్షించినందుకు మీకు వందనములు. కనుక నేను ఇకను పాపము చేయక మీరు ఆజ్ఞాపించినట్లు నడుచుకుని మీకు నా కృతజ్ఞతలు చెల్లించుకొందును.[26]**

---

రక్షణ తరువాత, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో నీటియందు పూర్తిగా మునుగుట ద్వారా బాప్తిస్మము పొందుమని యేసు చెప్పెను.[27] ఇంగ్లీష్ కింగ్ జేమ్స్ వెర్షన్ (K.J.V.) పరిశుద్ధ గ్రంథము మరియు తెలుగులో బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా ద్వారా ప్రచురించబడిన పరిశుద్ధ గ్రంథము శ్రద్ధగా చదివి మీ లాభం గురించి, యితరుల లాభం గురించి అది ఏమి చెప్తుందో అది చేయండి.[28]

తండ్రియైన దేవుడు మరియు యేసుక్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా యిప్పుడు మీలో నివశిస్తారు. మీలోని దేవుని యొక్క దైవిక స్వభావపు అధిక భాగాన్ని మీరు పొందుకునే మార్గం ఒకటుంది. దేవుని యొక్క దైవిక స్వభావం మీలో ఎంత ఎక్కువగా నివశిస్తే, రక్షణ నుండి లక్షలాదిమంది క్రైస్తవులను సులువుగా తొలగింపజేసిన శోధనలకు వ్యతిరేకంగా మీరంత ఎక్కువగా నిలబడగలరు. పరిశుద్ధాత్మలోని బాప్తిస్మము కోసం ప్రార్థించండి.[29] పరిశుద్ధాత్మలోని బాప్తిస్మము ఎలా పొందుకోవాలో, దేవుని పరిశుద్ధ స్వభావాన్ని ఎక్కువగా పొందుకోవటానికి గూర్చిన ఉపదేశాల కోసం మా సాహిత్యాన్ని అడగండి లేదా కాల్ చేయండి. ఎందుకంటే పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడడు (హెబ్రీయులకు 12:14).

మీ రక్షణ గురించి ఇతరులకు చెప్పవలెనని ప్రభువు కోరుచున్నారు. మీరు కూడా టోనీ అలామో పాస్టరుగారి సువార్త రచనలకు పంపిణీదారుడు కాగలరు. ఉచితముగా ఆయన రచనలు మీకు పంపించబడును. మరింత సమాచారము కొరకు ఫోన్ చెయ్యండి లేదా ఇమెయిల్ పంపండి. ఈ రచనలను మరెవరితోనైనా పంచుకోండి.

యేసు క్రీస్తు ఆజ్ఞాపించినట్లు లోకమంతా రక్షింపబడవలెనంటే, దేవుని దశమభాగములను, కానుకలను నీవు దోచుకొనవద్దు. "దేవుని నుండి మనుష్యుడు దొంగిలునా? అయినా మీరు నాయొద్ద దొంగిలితిరి. దేని విషయములో మేము నీయొద్ద దొంగిలితిమని మీరందురు? పదియవ భాగమును, ప్రతిష్ఠార్పణలను ఇయ్యక దొంగిలితిరి. మీరు శాపగ్రస్తులైయున్నారు: ఈ జనులందరు నాయొద్ద దొంగిలించుచున్నారు (సమస్త లోకము). నా మందిరములో (ఆత్మలు రక్షింపబడునట్లు) ఆహారముండునట్లు (ఆత్మసంబంధమైన ఆహారము) పదియవ భాగమంతయు (ఆ 'దశమ భాగము' అనగా మీ మొత్తము ఆదాయములో పదియవ వంతు) మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీనిని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు. మీ పంటను తినివేయు పురుగులను (సాతాను) నేను గద్దించెదను, అవి మీ భూమిపంటను నాశనము చేయవు, మీ ద్రాక్షతోటలోని పళ్ళు ముందుగానే రాలబోవని రాల్పకయుండునని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు; అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరు మిమ్మును ధన్యులందురని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (మలాకీ 3:8–12).

**16** కీర్తనలు 51:5, రోమీయులకు 3:10–12, 23 **17** మత్తయి సువార్త 26:63–64, 27:54, లూకా సువార్త 1:30–33, యోహాను సువార్త 9:35–37, రోమీయులకు 1:3–4 **18** అపొస్తలుల కార్యములు 4:12, 20:28, రోమీయులకు 3:25, 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 5:9 **19** కీర్తనలు 16:9–10, మత్తయి సువార్త 28:5–7, మార్కు సువార్త 16:9, 12, 14, యోహాను సువార్త 2:19, 21, 10:17–18, 11:25, అపొస్తలుల కార్యములు 2:24, 3:15, రోమీయులకు 8:11, 1 కొరింథీయులకు 15:3–7 **20** లూకా సువార్త 22:69, అపొస్తలుల కార్యములు 2:25–36, హెబ్రీయులకు 10:12–13 **21** 1 కొరింథీయులకు 3:16, ప్రకటన గ్రంథము 3:20 **22** ఎఫెసీయులకు 2:13–22, హెబ్రీయులకు 9:22, 13:12, 20–21; 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 1:5, 7:14 **23** మత్తయి సువార్త 26:28, అపొస్తలుల కార్యములు 2:21, 4:12, ఎఫెసీయులకు 1:7, కొలొస్సయులకు 1:14 **24** మత్తయి సువార్త 21:22, యోహాను సువార్త 6:35, 37–40, రోమీయులకు 10:13 **25** హెబ్రీయులకు 11:6 **26** యోహాను సువార్త 5:14, 8:11, రోమీయులకు 6:4, 1 కొరింథీయులకు15:10, ప్రకటన గ్రంథము 7:14, 22:14 **27** మత్తయి సువార్త 28:18–20, యోహాను సువార్త 3:5, అపొస్తలుల కార్యములు 2:38, 19:3–5 **28** ద్వితియోపదేశకాండము 4:29, 13:4, 26:16, యెహోషువ 1:8, 22:5, 2 తిమోతి 2:15, 3:14–17, యాకోబు 1:22–25, ప్రకటన గ్రంథము 3:18 **29** యెషయా 28:11–12, యోవేలు 2:28–29, లూకా సువార్త 3:16, 11:9–13, యోహాను సువార్త 1:29–34, 7:37–39, 14:15–29, 15:26, 16:7–14, అపొస్తలుల కార్యములు 1:1–8, 2:1–18, 32–39, 5:29–32, 19:1–7, రోమీయులకు 5:3–5, 15:13

మీకు ఆసక్తిగలిగిన మిగతా అంశములపై రచనల కొరకుగాని మరియు ఇతర సమాచారం కొరకు గాని దయచేసి మమ్ములను సంప్రదించండి.

**Tony Alamo, World Pastor, Tony Alamo Christian Ministries Worldwide • P.O. Box 2948 • Hollywood, CA 90078 USA**

**ప్రార్థన మరియు ఇతర సమాచారం కోసం 24 గంటల ఫోన్ లైన్: (661) 252-5686 • Fax (661) 252-4362**

**www.alamoministries.com • taoffice@alamoministries.com**

నిజముగా వారి పూర్ణ హృదయముతో, ఆత్మతో, మనసుతో, బలముతో ప్రభువుని సేవించదలచినవారికి అవసరమైన వాటన్నిటితో నివసించుటకు యుఎస్ ప్రాంతములో టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్ వరల్డ్ వైడ్ వారు స్థానము కల్పించుదురు.

**ప్రతిరోజు సాయంత్రం 8 గంటలకు మరియు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మరియు రాత్రి 8 గంటలకు లాస్ ఏంజలస్ ప్రాంతంలోని సంఘం వద్ద ఆరాధనలు జరుపబడును: 13136 Sierra Hwy., Santa Clarita, California 91390, (661) 251-9424**

**కాలిఫోర్నియాలోని హాలీవుడ్లో ఉన్న హాలీవుడ్ బౌల్వార్డ్ అండ్ హైలాండ్ ఎవెన్యూ (Hollywood Boulevard and Highland Avenue, Hollywood, California) మూల వద్ద, ప్రతిరోజు సాయంత్రం 6:30 లకు, ఆదివారాలు మధ్యాహ్నం 1:30 లకు మరియు సాయంత్రం 6:30 లకు, ఆరాధనలు జరుపు స్థలానికి వెళ్లడానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం కలదు.**

**ప్రతి మంగళవారము న్యూయార్కు పట్టణములో రాత్రి 8 గంటలకు మరియు మిగతా ప్రాంతాలలో రాత్రి వేళలయందు ఆరాధనలు నిర్వహించబడును. మరింత సమాచారము కొరకు దయచేసి (908) 937-5723 నంబరుకు కాల్ చెయ్యండి. ప్రతి ఆరాధన తరువాత భోజనము ఏర్పాటు చేయబడును.**

**పాత నిబంధనలో క్రీస్తును 333 కంటే ఎక్కువసార్లు బయలు పరచిన ప్రవచనములు చూపించిన *The Messiah* (ది మెస్సయ్య) అనే అలామో పాస్టరుగారి పుస్తకము కోసం అడగండి.**

పాస్టర్ అలామో గారి రచనల డిస్ట్రిబ్యూటర్ గా చేరుట ద్వారా ఆత్మలను పండించు పనిలో కూలివానిగా ఉండండి.

మా రచనలు మరియు ఆడియో వర్తమానములు తపాలా ఖర్చులతో సహా ఉచితం.

వీటిని ఎవరైనా మీకు డబ్బుకి అమ్మడానికి ప్రయత్నిస్తే దయచేసి, (661) 252-5686 నంబరుకు కాల్ చెయ్యండి.

**ఈ రచనలు నిజమైన రక్షణ ప్రణాళికను మోసుకొని వెళ్తున్నవి (అపో. కార్య. 4:12). వీటిని పారవేయవద్దు, మరెవరికైనా అందించండి.**

**మీలో ఇతరదేశములలో నున్నవారిని, మీ స్వంత భాషలో తర్జుమా చెయ్యమని మిమ్మును ప్రోత్సాహపరచుచున్నాము.**

**మీరు దీనిని తిరిగి ముద్రించినట్లయితే, దయచేసి ఈ కాపీరైటును మరియు రిజిస్ట్రేషన్ ను పొందుపర్చండి:**

© Copyright February 2016 All rights reserved World Pastor Tony Alamo ® Registered February 2016

TELUGU—VOLUME 22800—*CAN A PERSON WHO IS SAVED FALL AWAY FROM CHRIST?*